# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 15-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:219 పేజీలు:6 వెల: రూ.1/-


## బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, సుశీల్ కుమార్ మోడీ మృతి


పాట్నా మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు సుశీల్ కుమార్ మోడీ(72) సోమవారం రాత్రి క్యాన్సర్ వ్యాధితో ఢిల్లీ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన బీహార్ ఉపముఖ్యమంత్రిగా 2005-2013 వరకు, మళ్లీ 2017-2020 వరకు పనిచేశారు.

ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, తదితర సీనియర్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.బీహార్ లో బిజెపి ఎదగడానికి సుశీల్ కుమార్ మోడీ చాలా కృషి చేశారు. ఆయన మరణంతో బీహార్ గొప్ప రాజకీయవేత్తను కోల్పోయిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అయితే దేశానికి, బీహార్ ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు.

### చురక

తెలుగునాట పోలింగు
తీరు జోరు ప్రశాంతం
పడగెత్తిన దూషణల
ప్రచారాలు విశ్రాంతం,

అభ్యర్థుల గెలుపోటమి
అంతా ఇంకా నిక్షిప్తం
చేసుకున్న మంచో చెడో
చాటు తీర్పు సంక్షిప్తం



-వేల్పుల నారాయణ

## బెయిల్ ఆశించిన బీఆర్ఎస్ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది

### - మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం నిర్ణయం


న్యూఢిల్లీ మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ఎస్ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. నేటితో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.కాగా ఢిల్లీ మద్యం స్కామ్‌లో మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో (మంగళవారం) ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవితను అధికారులు కోర్టులో హాజరుపరిచారు.

## వారణాసిలో నామినేషన్ దాఖలు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



లక్నో మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం వారణాసి లో నామినేషన్ దాఖలు చేశారు. మోదీ సన్నిహితులు, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరికొంతమంది ప్రముఖుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇక్కడి నుంచి ఇప్పటి వరకు రెండు సార్లు గెలిచిన ఆయన హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు అమిత్ షా రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఉన్నారు. అలాగే ఏపీ నుంచి మోదీ నామినేషన్ కార్యక్రమానికి టీడీపీ అధినేత, చంద్రబాబు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ హాజరయ్యారు. కాగా, ప్రధాని మోదీ వరుసగా మూడోసారి వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. ఇంతకుముందు 2014, 2019లో ఇక్కడి నుంచే పోటీ చేసి ఆయన గెలుపొందారు. జూన్ 1న ఏడో దశ ఎన్నికల్లో వారణాసిలో పోలింగ్ జరగనుంది. ఇక్కడ మోడీపై కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు.

## బలహీన ప్రభుత్వాలతో దేశం నిర్వీర్యం : మోదీ



న్యూఢిల్లీ, మే 14:కాంగ్రెస్ వంటి బలహీన ప్రభుత్వాలు ఉంటే దేశం కూడా బలహీనపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం కొడెర్మాలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ వంటి బలహీన ప్రభుత్వాలు దేశానికి ఎన్నడూ మేలు చేయవని అన్నారు.

జార్ఖండ్ ప్రజలు ఇలాంటి బలహీన ప్రభుత్వాలను చూశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో దేశంలో తీవ్రవాదం పెచ్చుమీరిందని ఆందోళన వ్యక్తం చేశారు. నక్సలిజం దేశానికి చేటు చేయడమే కాకుండా ఎందరో తల్లుల కలలనూ చిదిమివేస్తుందని మోదీ పేర్కొన్నారు.

తప్పుడు పనులు చేయడంలో జేఎంఎం, కాంగ్రెస్, విపక్ష ఇండియా కూటమి ఆదర్శప్రాయులుగా నిలుస్తాయని మండిపడ్డారు. మంత్రి పీఏ సేవకుడి ఇంట్లో పెద్దమొత్తంలో నోట్ల కట్టలు బయటపడ్డాయని, నిజజీవితంలో పెద్దసంఖ్యలో నోట్లను తాను చూడలేదని, టీవీలో తొలిసారి చూశానని చెప్పారు. ఇలాంటి వ్యక్తులను రాజ కుటుంబం వెనకేసుకొస్తోందని, ఇలాంటి అక్రమార్కుల సంపదను తాను తవ్వితీస్తానని మోదీ హామీ ఇచ్చారు.

## పెట్రోకెమికల్స్, ఆటోమొబైల్స్ తయారీలో భారత్ టాప్ 3 : జేపీ నడ్డా

న్యూఢిల్లీ, మే 14యూపీలోని కీలక నియోజకవర్గం అమేథిలో బీజేపీ ప్రచారం వేగవంతం చేసింది. కాంగ్రెస్ కంచుకోట అమేథిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తరపున బీజేపీ చీఫ్ జేపీ నడ్డా మంగళవారం ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు.

పెట్రోకెమికల్స్, ఆటోమొబైల్స్‌లో ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉందని నడ్డా పేర్కొన్నారు. ఇవాళ మీ చేతుల్లో ఉన్న మొబైల్ ఫోన్లు భారత్‌లోనే తయారవుతన్నాయని చెప్పారు. మారుతున్న నవభారతం ఇదేనని, మారుతున్న భారత్‌ను ఆవిష్కరించి మరింత బలోపేతం చేసేందుకు స్మృతి ఇరానీ చొరవ తీసుకుంటారని ఆమెకు అండగా నిలవాలని నడ్డా ఓటర్లను కోరారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ వారణాసిలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

నేటి కందం - నేటికీ అందం

పరివారము ముఖ్యమనుచు
పరివారము మన కొసగును ప్రగతి యటంచున్
పరివారము మనదనుచును
పరివార దినంబును జరుపంగా వలయున్

( మే 15 ప్రపంచ పరివార దినం )



-రాధశ్రీ
సెల్:9494481210

## ఈవీఎం, వీవీ ప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలచే బందోబస్తు

హైదరాబాద్, మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ వ్యాప్తంగా స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలు మోహరించారు. ఆయా స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. అలాగే స్ట్రాంగ్ రూముల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేశారు. అగ్నిమాపక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు.కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభ పోలింగ్ ప్రక్రియ ముగిసింది. నిన్న ఉదయం 7 గంటల పోలింగ్ మొదలవగా సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. కొన్ని చోట్ల సరైన సమయానికే పోలింగ్ ముగియగా.. మరికొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద మాత్రం రాత్రి 11 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 6 గంటల లోపు క్యూలో నిల్చున్న ఓటర్లకు నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో పలు ప్రాంతాల్లో రాత్రి 11 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 64.74శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

## తెలంగాణలో మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు

హైదరాబాద్ మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలో వర్షాలు పడనున్నాయి. రానున్న మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వడగళ్లతో కూడిన భారీ వర్షం పడొచ్చని హెచ్చరించింది.మెదక్, కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి, నాగర్ కర్నూలు జిల్లాల్లో గంటకు నలభై, యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఒక ప్రకటనలో తెలిపింది. ఈమేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇక, హైదరాబాద్‌లో ఇవాళ, రేపు చిరు జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ..నేడు పార్టీ నేతలతో కెసిఆర్ భేటి

హైదరాబాద్, మే 14 : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా రేపు తెలంగాణ భవన్?లో నల్గొండ, వరంగల్, ఖమ్మం నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గులాబీ బాస్ కేసీఆర్ హాజరు కానున్నారు. తమకు సిట్టింగ్ స్థానంగా ఉన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని దక్కించుకోవాలని బీఆర్ఎస్ యోచనలో ఉంది. ఈ క్రమంలోనే.. కేసీఆర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు.

కాగా.. నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికకు సంబంధించి మూడు ప్రధాన పార్టీలు అభ్యర్థులను ఖరారు చేశాయి. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలో నిలవగా.. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మరోసారి అధిష్టానం అవకాశం కల్పించింది. ఈ స్థానంలో మొత్తం 52 మంది అభ్యరులు బరిలో ఉన్నారు.. ఇక్కడ పోలింగ్ ఈ నెల 30వ తేదిన జరగనుంది.

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు

### - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం

హైదరాబాద్ మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎంపరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకోనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు.అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని... లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు



ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సుమారు12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోంది

### -ధీమా వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

జయశంకర్ భూపాలపల్లి, మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని సుమారు12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

జిల్లాలోని కాటారం మండలం దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మదన్యమైందన్నారు. రాహుల్ గాంధీ చేసిన బస్సుయాత్ర, పాద యాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందన్నారు. రాహుల్ పోరాటాల ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వం



లో ఇండియా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అన్ని బావజాలలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్ట దానికి చూశాయని మండిపడ్డారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## మెజార్టీ స్థానాలలో గెలువబోతున్నాం -కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, 14:(నేటినిజం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. ఐదు నెలలు టైం పాస్‌గా నడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లర మల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు.

### బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది..

పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది.

ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయి. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు..

ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చింది. క్షేత్ర స్థాయిలో బాగాలేదు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే



ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు.

శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు.

### కేసీఆర్ పోరు బాటతో కార్యకర్తల్లో ఉత్సాహం, జోష్..

కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి.ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

## 2023లో భారత్‌లో విపత్తుల కారణంగా నిరాశ్రయులైన ఐదు లక్షల మంది

### -తాజాగా ప్రపంచ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: భారత్‌లో 2023లో వరదలు, తుపానులు, భూకంపాలు, ఇతర విపత్తుల కారణంగా ఐదు లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని మంగళవారం విడుదలైన ఒక ప్రపంచ నివేదిక వెల్లడించింది. 2022లోని సంఖ్య కన్నా ఇది బాగా తక్కువ. ఆ ఏడాది సుమారు 25 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు. నిరుడు హిమాలయ ప్రాంత రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ప్రాణాంతక వరదలు అపార విధ్వంసం సృష్టించాయి. నిరుడు అక్టోబర్‌లో సిక్కింలో హిమానీ సరస్సు వరదలకు కారణం కాగా జలవిద్యుత్ డ్యామ్ కూలిపోయి 100 మందికి పైగా దుర్మరణం చెందారు. మరి 80 వేల మందికి పైగా బాధితులయ్యారు. 'అత్యంత వరద బాధిత కేంద్రం'గా గుర్తించిన ఢిల్లీలో 2023 జూలై 9న భారీ వర్షాల అనంతరం యమునా నది పొంగి ప్రవహించడంతో అధికారులు ప్రజలను ఇళ్లలో నుంచి ఖాళీ చేయించవలసి వచ్చింది. జెనీవా కేంద్రంగా గల అంతర్గత నిరాశ్రయ పర్యవేక్షణ కేంద్రం (ఐడీఎంసి) నివేదిక ప్రకారం, దేశ రాజధానిలో సుమారు 27 వేల మంది నిరాశ్రయులు అయ్యారు. జూలై 9న కేవలం 24 గంటల్లో ఢిల్లీలో 153 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 1982 జూలై 25 తరువాత ఢిల్లీలో ఒక్క రోజులో అత్యధిక వర్షపాతం నమోదైంది. మొత్తంగా దక్షిణాసియాలో 2023లో అంతర్గతంగా సుమారు 37 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు. విపత్తుల వల్ల నిరాశ్రయులు అయిన వారి సంఖ్య 36 లక్షలు, 2018 తరువాత అదే కనిష్ఠ సంఖ్య. విపత్తుల వల్ల నిరాశ్రయుల సంఖ్య పతనానికి ఎల్ నినో ప్రభావం కొంత వరకు కారణం అని పరిశోధకులు సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాకాలంలో సగటు కన్నా తక్కువ వర్షపాతం నమోదైందని, బలహీన తుపాను సీజన్ మరొక కారణమని వారు పేర్కొన్నారు. అయితే, వరదలు, తుపానులు తరచు అవే ప్రాంతాల్లో సంభవించి ప్రజలను నిరాశ్రయులను చేస్తూనే ఉన్నాయి. విపత్తుల వల్ల జనం నిరాశ్రయులు కాకుండా ఏ దేశమూ తప్పించుకోజాదని ఐడీఎంసి డైరెక్టర్ అలెగ్జాండ్రా బిలాక్ పేర్కొన్నారు.

# కుటుంబ ఆరోగ్యమే వసుదైక కుటుంబ సౌభాగ్యం..!

## (15 మే 'అంతర్జాతీయ కుటుంబ దినం' సందర్భంగా)

భూకుగ్రామానికి పునాదులు కుటుంబాలు. వసుదైక కుటుంబ సౌభాగ్యానికి సకల మూలాలు కుటుంబాలు. అమ్మనాన్నలు, కుటుంబం లేని వారుండరు. కుటుంబం అంటే నాలుగు గోడల నడుమ ఉన్న గదులు కాదు. ప్రేమానురాగాల సిమెంటుతో కట్టిన పొదరిల్లు. కుటుంబం అంటే నవ్వులు, అనుబంధాలు, ఆప్యాయతలు, బాధలు, బాధ్యతలు, హక్కులు, సంతోషాల కుప్పలు, గాయాలకు లేపనాలు, సవాళ్ళకు సమాధానాలు, శారీరక మానసిక వికాస సోపానాలు, కష్టసుఖాల సమతుల్యతలు, అమ్మ లాలనలు, నాన్న నిర్దేశాలు, సమాజాభివృద్ధికి మూల స్తంభాలు.

### డిజిటల్ యుగంలో న్యూక్లియర్ ఫామిలీస్:

నాటి నుంచి నేటి వరకు కుటుంబాలు కాలక్రమంలో పెను మార్పులకు లోనవుతూ ఉన్నప్పటికీ కుటుంబానికి ప్రత్యామ్నాయం లేదు. ఉమ్మడి కుటుంబాలు అంతరిస్తూ న్యూక్లియర్ ఫామిలీలు వెలుస్తున్నాయి. డిజిటల్ యుగంలో కుటుంబం అంటే అమ్మనాన్న, ఒకరిద్దరు పిల్లలుగా కుచించుకు పోయింది. నాన్న నాయకత్వం, అమ్మ అమృత హస్తం నీడన ఎదిగిన పిల్లలు జాతిరత్నాలు అవుతారు. అమ్మనాన్ననలను గౌరవించక, అపహాస్యం చేసే పిల్లలు చరిత్ర హీనులు అవుతారు. ఆది గురువులుగా తల్లితండ్రులు పిల్లల మనసుల్లో మానవీయ విత్తులు నాటుతారు. సంతోషాలతో నిండిన గృహాలు దేశాభివృద్ధికి గీటురాళ్ళు. అస్థిర కుటుంబాలు అశాంతికి నెలవులు. సమాజ దేహానికి కుటుంబాలే అస్థిపంజర పటిష్ట వ్యవస్థలు, కుటుంబ సభ్యులే అవయవాలు.

### సమాజానికి యూనిట్ కుటుంబం:

ఇండియాలో పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ నెలకొని ఉంటూ ఆర్థిక స్థితిని బట్టి ధనిక, మధ్య తరగతి, పేదరిక కుటుంబాలుగా వర్గీకరించబడి ఉన్నాయి. ప్రపంచ మానవాళి సమగ్రాభివృద్ధిలో కుటుంబాల ప్రాధాన్యతలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి 1994లో 'అంతర్జాతీయ కుటుంబ దినం (ఇంటర్నేషనల్ ఫామిలి డే)'ను ప్రతి ఏటా 15 మే రోజున పాటించుటకు నిర్ణయం తీసుకుంది. సమాజానికి యూనిట్ కుటుంబమని, కుటుంబ అభివృద్ధే సమాజ అభివృద్ధిని నమ్మిన ఐరాస ప్రతి ఏటా ఒక ప్రత్యేక నినాదంతో ఈ దినోత్సవాన్ని జరుపుకొనుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ కుటుంబ దినం – 2024 నినాదంగా 'విభిన్న ఆలోచనలతో కుటుంబాల బలోపేతం (ఎంబ్రేసింగ్ డైవర్సిటీ, స్ట్రేందెనింగ్ ఫామిలీస్)' అనే అంశాన్ని తీసుకున్నారు. తల్లితండ్రులు తమ పిల్లల సమగ్రాభివృద్ధికి జీవితాలను ధార పోస్తారు.

### కుటుంబాభివృద్ధే దేశాభివృద్ధి:

చిన్నారుల శారీరక మానసిక విలాసానికి కుటుంబ వాతావరణం దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఎదుర్కొంటున్న పేదరికం, నిరక్షరాస్యత, అవిద్య, నిరుద్యోగాల వంటి సవాళ్ళను అధిగమించడానికి కుటుంబ వ్యక్తులు ప్రధాన కారకులు అవుతారు. కుటుంబ అభివృద్ధికి సాంఘీక, ఆర్థిక, జనాభా లాంటి అంశాలు ప్రభావితం చేస్తాయి. కుటుంబాన్ని బలీయం చేసినపుడు సమాజం నెలకొన్న అన్ని సమస్యలు సమిసిపోతాయి. కుటుంబ సభ్యుల్లో అమ్మనాన్నల మధ్య బంధం, పిల్లలతో ప్రేమానురాగాల సంబంధం, పిల్లల మధ్య సోదర రక్తసంబంధాలు పటిష్టంగా నెలకొని ఉంటాయి. అంతర్జాతీయ కుటుంబ దినం వేదికగా వ్యక్తి సమగ్రాభివృద్ధిలో కుటుంబాల ప్రాధాన్యతలను వివరించడం, కుటుంబ సభ్యులు కలిసి ఆటపాటలతో సంతోషంగా గడపడం, విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం లాంటివి పాటిస్తారు. సమాజాభివృద్ధికి కుటుంబమే సోపానంగా నిలుస్తుంది. కుటుంబ విచ్ఛిన్నంతో కుటుంబ సభ్యుల మనసులు విరిగినట్లు భావించాలి. ఉన్నత విలువలు, సామాజిక సంఘీభావాలకు కుటుంబ వ్యవస్థ అతి ప్రధానమైనది. కుటుంబాల ప్రగతికి ప్రభుత్వాలు కూడా ప్రధాన భూమికను నిర్వహించాలి.

### భారతీయ ఉమ్మడి కుటుంబ భావన:

భారతీయ కుటుంబ వ్యవస్థలో ఉమ్మడి కుటుంబాల సంస్కృతి ప్రధానమైనది. ఒకే కుటుంబంలో 3 – 4 తరాల సభ్యులు (తాతలు, బామ్మలు, బాబాయిలు, పిన్నులు, మనుమలు, మనుమరాండ్రు, సోదర సోదరీమణులు, బావలు, మరదులు లాంటి సమీప సంబంధీకులు) ఒకే గొడుగు కింద కుటుంబ సభ్యులుగా జీవించగలగడం ఓ అపురూప భావన. మన దేశంలో నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్–నానో యుగం వరకు కుటుంబ వ్యవస్థలో కాలానుగుణంగా వస్తున్న మార్పులతో ఉమ్మడి కుటుంబాలు, న్యూక్లియర్ ఫామిలీలు, సరళ కుటుంబాలు భాగమై ఉన్నాయి. వీటికి తోడు నేటి ఆధునిక యుగంలో ప్రేమజంటల సహజీవనాలు, సింగిల్ పేరంట్ కుటుంబాలు, పిల్లలు లేని కుటుంబాలు లాంటి విపరీత వ్యవస్థలు కూడా రావడం విచారకరం. భారతీయ సగటు కుటుంబంలో 4 – 5 (కుటుంబ పరిమాణం 4.6) సభ్యులు ఉంటున్నారు.

### భారతీయ కుటుంబ పునాదులు:

భారతీయ కుటుంబ పుణాదులుగా విధేయత, సమగ్రత, ఐక్యత గుర్తించబడినవి. భారతదేశంలోని దాదాపు 140 కోట్ల జనాభాతో 25 కోట్ల కుటుంబాలు ఉన్నాయని అంచనా. వీటిలో 20 కోట్లు హిందూ, 3 కోట్ల ముస్లిమ్, 6.3 మిలియన్ల క్రిస్టియన్, 4.1 మిలియన్ల సిక్కు, 1.9 మిలియన్ల జైనులతో పాటు ఇతర మతాలకు చెందిన కుటుంబాలు ఉన్నాయి. భారత్‌లో పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, విద్య, మహిళాసాధికారత, పాశ్చాత్య ధోరిణి, వివాహ వ్యవస్థలో మార్పులు, సామాజిక విలువల్లో మార్పులు, వ్యవసాయ, గ్రామీణ పరిశ్రమలు తగ్గడం లాంటి ప్రధాన కారణాలతో కుటుంబ వ్యవస్థల్లో పెను మార్పులు వస్తున్నాయి. స్వల్ప విభేదాలతో విడిపోవడంతో సింగిల్ ఫాదర్ లేదా సింగిల్ మదర్‌తో పిల్లలు ఎదగడం లాంటివని భారతీయ కుటుంబ వ్యవస్థను పరిహాసం చేస్తున్నాయి.

నేటి పిల్లలే రేపటి తల్లితండ్రులని మరువరాదు. న్యూక్లియర్, సింగిల్ పేరంట్ కుటుంబాలు పెరుగుతున్న డిజిటల్ కాలంలో పిల్లలకు సామాజిక అవగాహన, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం జరగడం లేదు. పిల్లల్లో పేరెంట్స్ పట్ల నిర్లక్ష్యం, చులకన భావం పెరిగి, అనేక దురలవాట్ల నడుమ సంఘ వ్యతిరేక శక్తులుగా మారే ప్రమాదకర దుస్థితిలో భారత సమాజం నేడు ఉన్నది. కుటుంబాలను సౌభాగ్య కోవెలలుగా, అమ్మనాన్నల్ని ఆది దేవతలుగా భావిస్తూ, భరతమాత నుదుట సంతోష తిలకం దిద్దుదాం. కుటుంబ విలువలకు కలకాలం పట్టం కడుతూ గృహాన్ని స్వర్గసీమగా మలుచుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# జమ్మలమడుగులో హైటెన్షన్

**–వైసిపి, టిడిపి ల మధ్య కవ్వింపులు**
**–ఎమ్మెల్యే సుధీర్ , బిజెపి అభ్యర్థి ఆదినారాయణరెడ్డి,**
**–కడప టిడిపి అభ్యర్థి భూపేష్ రెడ్డిల హౌజ్ అరెస్ట్**
**–కడప, జమ్ముల మడుగు రహదారిలో భారీగా పోలీసులు మోహరింపు**
**–గ్రామాల నుంచి ఇరుపార్టీల కార్యకర్తలు రాకుండా చెక్ పోస్ట్ లు**

అమరావతి, మే 14 :కడప జిల్లా జమ్మల మడుగులో నేడు హైటెన్షన్ వాతావరణం నెలకొంది.. నిన్న పోలింగ్ రోజున వెంకటేశ్వర కాలనీలో 116, 117 పోలింగ్ కేంద్రం దగ్గర వైసీపీ, బీజేపీ నాయకుల మధ్య తోపులాట, రాళ్లదాడి చేసుకున్నారు. తాజాగా నేడు మళ్ళీ తిరిగి కవ్వింపు చర్యలకు వైసీపీ, టీడీపీ శ్రేణులు సిద్ధమయ్యాయి.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన స్వగ్రామమైన నిడిజివ్వి గ్రామం నుంచి దాదాపు 30 వాహనాలలో తన శ్రేణులతో కలిసి జమ్మలమడుగు వైపు రావడానికి ప్రయత్నం చేశారు. దీంతో ముద్దనూరులో వైసీపీ నేత ముని రాజా రెడ్డి ఇంట్లో సుధీర్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

మరోవైపు మాజీ మంత్రి ఆది నారాయణ రెడ్డి కూడా తన శ్రేణులతో ముద్దనూరుకు పోవడానికి సిద్ధం కావడంతో పోలీసులు ఆయనకు సర్ది చెప్పి దేవగుడిలోనే ఆది నారాయణ రెడ్డి, కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేసేశారు. ఇక, జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ కార్యాలయం



దగ్గరకు భారీగా ఎన్డీయే కూటమికి చెందిన కార్యకర్తలు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో జమ్మలమడుగు, ముద్దనూరు మార్గ మధ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. పలు చోట్ల పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి.. టీడీపీ–బీజేపీ– వైసీపీ పార్టీలకు చెందిన కార్యకర్తలను అడ్డుకుంటున్నారు.

## ఆర్ఎస్ చచ్చిన పాము.. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

హైదరాబాద్, మే 14 :బీఆర్ఎస్ చచ్చిన పాము కారు గారేజ్ నుండి వచ్చే అవకాశం లేదని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ కి ప్రతిపక్ష హోదా దక్కదన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పెను సంక్షోభం లోకి నెట్టబోతుందన్నారు. రేవంత్ రెడ్డి నేల విడిచి సాము చేసిన? ఉచితాల్ని , గ్యారంటీ లను ప్రజలు నమ్మలేదు..అలవి గానీ హామీలు ఇచ్చారన్నారు. అప్పు చేస్తే తప్ప జీతాలు ఇవ్వలేని పరిస్థితి అని ఆయన వ్యాఖ్యానించారు. అన్ని పార్టీల కన్నా ఎక్కువ సీట్లు బీజేపీ గెలుస్తుందని, మోదీని గెలిపి ంచాలని పట్టుదలతో పార్టీలను కాదని మోదీ వైపు మొగ్గుచూపారని పోలింగ్ శాతం కూడా మాకు సానుకూలం అనే భావిస్తున్నామని, రెండు సార్లు అధికారం లో ఉన్న మోదీ పై వ్యతిరేకత కాకుండా సానుకూలత పెరిగిందన్నారు.

# చాబహార్‌లో శాహిద్ బెహిస్తీ పోర్ట్ టర్మినల్ యొక్క అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ముఖ్య ఒప్పందంపై ఇ సంతకాలు

న్యూఢిల్లీ, మే 14:చాబహార్ లో శాహిద్ బెహిస్తీ పోర్ట్ టర్మినల్ యొక్క అభివృద్ధి కోసం 2024 మే నెల 13 వ తేదీ న జరిగే దీర్ఘకాలిక ముఖ్య ఒప్పందం పై సంతకాల కార్యక్రమం లో పాలుపంచుకోవడం కోసం నౌకాశ్రయాలు, ఓడరవాణా, జల మార్గాలు మరియు ఆయుష్ శాఖ ల కేంద్ర మంత్రి శ్రీ సర్బానంద్ సోనోవాల్ ఇరాన్ లోని చాబహార్ ను సందర్శించారు. ఈ కాంట్రాక్టు పత్రాల పైన ఇండియా పోర్ట్ గ్లోబల్ లిమిటెడ్ (ఐపిజిఎల్) మరియు ఇరాన్ కు చెందిన పోర్ట్ స్ ఎండ్ మేరీటైమ ఆర్గనైజేశన్ (పిఎమ్ఒ) లు సంతకాలు చేశాయి.

ఇరాన్ లో రహదారులు మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మెహర్ దాద్ బజ్ర్ పాశ్ తో కేంద్ర మంత్రి జరిపిన ద్వైపాక్షిక సమావేశం ఫలప్రదం గా ముగిసింది. ఇరువురు మంత్రులు కనెక్టివిటీ కి సంబంధించిన కార్యక్రమాల లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత సుదృఢపరచడం కోసం మరియు చాబహార్ నౌకాశ్రయాన్ని ఒక రీజినల్ కనెక్టివిటీ హబ్ గా తీర్చిదిద్దడం కోసం తమ నేతలు వ్యక్తం చేసిన ఉమ్మడి దార్శనికత ను గుర్తు కు తెచ్చుకొన్నారు.

ఈ మంత్రి స్థాయి యాత్ర మరియు దీర్ఘకాలిక ఒప్పందం పై సంతకాల కార్యక్రమం వల్ల రెండు దేశాల మధ్య సంబంధాల ను మరింత గా బలపడుతాయి; అంతేకాక, అఫ్‌గానిస్తాన్ తో మరియు ఆసియా మధ్య ప్రాంతం లో అనేక దేశాల తో వ్యాపారానికి ఒక ప్రవేశ ద్వారం గా చాబహార్ కు ఉన్న ప్రాముఖ్యం ప్రస్ఫుటం అవుతుంది కూడాను.

చాబహార్ నౌకాశ్రయం ప్రాజెక్టు యొక్క అభివృద్ధి భారతదేశం మరియు ఇరాన్ ల ఆధ్వర్యం లోని ఒక ప్రతిష్ఠాత్మకమైనటువంటి ప్రాజెక్టు గా ఉన్నది.

# టీడీపీ–వైసీపీ నేతల మధ్య ఘర్షణ.. ఆత్రేయపురంలో ఉద్రిక్తత

అమరావతి, మే 14 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసుకుంటుంది. 26వ పోలింగ్ బూత్ లో తెలుగు దేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతల మధ్య ఘర్షణతో వివాదం చెలరేగింది. తన తమ్ముడిపై దాడి చేసిన వారు ఈరోజు ఉదయం9 గంటలకు రావిచెట్టు సెంటర్ కు దగ్గరకు రావాలంటూ టీడీపీ నేతలకు వైసీపీ నేత వేగేసిన రాజు మిల్లు గోపి సవాల్ విసిరారు. కాగా, వైసీపీ నేత సవాల్ ను స్వీకరించి రావి చెట్టు దగ్గరకు తెలుగుదేశం నేతలు బయలుదేరారు. అదే, సమయంలో అటుగా వచ్చిన వేగేసిన రాజుపై టీడీపీ వర్గీయులు దాడి చేశారు.

ఈ దాడి సమయంలో అడ్డుకొనేందుకు వెళ్ళిన ఎస్ఐకి గాయాలు అయ్యాయి. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు.



ఆత్రేయపురం గ్రామంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ఘటనతో ఆత్రేయపురం గ్రామంలో ఒక్కసారిగా టెన్షన్ వాతావరణం చోటు చేసుకుంది. వైసీపీ– టీడీపీ నేతలపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఇరువర్గాలను చెదరగొట్టారు. గాయపడిన ఎస్ఐను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నారు. ఆత్రేయపురంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. టీడీపీ– వైసీపీ నేతల దాడితో గ్రామంలో పోలీసులు పీకేటింగ్ నిర్వహించారు. ఎవరైన దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

# తొలిసారిగా భారతదేశం ఏర్పాటు చేసిన పెవిలియన్ నేశనల్ గ్రీన్ హైడ్రోజన్మిశన్‌ను కళ్ళకు కట్టింది

న్యూఢిల్లీ, మే 14:'వరల్డ్ హైడ్రోజన్ సమిట్ 2024' ను నెదర్‌లాండ్స్ లోని రాటర్ డేమ్ లో 2024 మే నెల 13 వ తేదీ మొదలుకొని 15 వ తేదీ వరకు నిర్వహిస్తూ ఉన్న క్రమం లో, భారతదేశం మొట్ట మొదటిసారి గా తన సొంత పెవిలియన్ ను ఏర్పాటు చేసింది. భారత ప్రభుత్వం లోని నూతన మరియు నవీకరణ యోగ్య శక్తి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన 'ద ఇండియా పెవిలియన్' ఆ శిఖర సమ్మేళనం లో కొలువుదీరిన అతి పెద్దవి అయినటువంటి పెవిలియన్ లలో ఒకటి గా ఉన్నది. ఈ పెవిలియను ను నూతన మరియు నవీకరణ యోగ్య శక్తి మంత్రిత్వ శాఖ యొక్క కార్యదర్శి శ్రీ భూపేందర్ ఎస్. భల్లా 2024 మే నెల 12 వ తేదీ నాడు ప్రారంభించారు.

ప్రపంచ గ్రీన్ హైడ్రోజన్ ఇకోసిస్టమ్ లో వరల్డ్ హైడ్రోజన్ సమిట్ ఒక ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమం గా పేరు ను తెచ్చుకొంది. ఈ శిఖర సమ్మేళనాని కి ప్రపంచవ్యాప్తం గా సుమారు 15,000 మంది ప్రతినిధులు హాజరు అవుతారన్న అంచనా ఉంది. ఈ సమావేశాల లో భాగం గా ఏర్పాటు చేసిన ది ఇండియా పెవిలియన్ భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ రంగం లో సాధించిన ప్రగతి ని ప్రపంచం కళ్ళెదుట ప్రదర్శించేందుకు ఒక అవకాశాన్ని అందిస్తున్నది.

భారతదేశం పక్షాన ఈ సమావేశాల లో పాలుపంచుకొంటున్న ప్రతినిధి వర్గం లో నూతన మరియు నవీకరణ యోగ్య శక్తి మంత్రిత్వ శాఖ, సైన్స్ ఎండ్ టెక్నాలజీ విభాగం, రైల్ వే స్ మంత్రిత్వ శాఖ, పెట్రోలియం మరియు సహజ వాయువు ల మంత్రిత్వ శాఖ లకు చెందిన నామినీల తో పాటు ప్రైవేటు రంగ కంపెనీ ల నామినీ లు కూడా ఉన్నారు.

వివిధ జి2జి భేటీ లకు అదనం గా, ఈ శిఖర సమ్మేళనం ప్రపంచం అంతటి నుండి తరలివచ్చే కంపెనీల తో సంప్రదింపులు జరిపేందుకు భారతదేశ పరిశ్రమ కు ఒక వేదిక ను సమకూర్చుతున్నది.

భారతదేశం నేశనల్ గ్రీన్ హైడ్రోజన్ మిశన్ ను 2023 జనవరి నెల లో 19,744 కోట్ల రూపాయల మొత్తం వ్యయం తో ప్రారంభించింది. 2030 వ సంవత్సరం చివరి కల్లా 5 ఎమ్ఎమ్‌టి (మిలియన్ మెట్రిక్ టన్నులు) ల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదన ను సాధించాలి అనేటటువంటి ఒక మహత్వాకాంక్ష భరితమైన లక్ష్యాన్ని భారతదేశం నిర్దేశించుకొంది. నూతన మరియు నవీకరణ యోగ్య శక్తి మంత్రిత్వ శాఖ ఇంతవరకు 4,12,000 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదన సామర్థ్యం కలిగి ఉండే ప్లాంటు ల ఏర్పాటు కు మరియు 1,500 ఎమ్‌డబ్ల్యు సామర్థ్యం కలిగి ఉండే ఇలెక్ట్రోలైజర్ యూనిట్లు ల స్థాపన కు టెండర్ లను ఇచ్చింది.

ఉక్కు, రవాణా/మొబిలిటీ మరియు నౌకాయానం రంగాల లో గ్రీన్ హైడ్రోజన్ ఉపయోగాని కి సంబంధించిన మార్గదర్శకాల తో కూడిన పథకాన్ని కూడా భారతదేశం ప్రకటించింది. భారతదేశం లో గ్రీన్ హైడ్రోజన్ ఇకోసిస్టమ్ ను ప్రోత్సహించేందుకు మరియు ఆ రంగం లో నూతన ఆవిష్కరణల ను ప్రోత్సహించేందుకు సైన్స్ మరియు టెక్నాలజీ విభాగం హైడ్రోజన్ వేలీ ఇనొవేశన్ క్లస్టర్స్ ను ఆరంభించింది.

నేశనల్ గ్రీన్ హైడ్రోజన్ మిశన్ కు సంబంధించిన యావత్తు సమాచారాన్ని మరియు భారతదేశం లో గ్రీన్ హైడ్రోజన్ ఇకోసిస్టమ్ యొక్క అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల ను తెలియజేసే ఒక సమగ్ర పోర్టల్ ను ఇటీవల ప్రారంభించడమైంది. ఈ పోర్టల్ ను ఆన్ లైన్ లో ప్త్రబిబిజాబః:/ /నిణప్త్రఎ.ఎనితీవ.ఇనీల.తిని/ అనే యుఆర్ఎల్ ను క్లిక్ చేసి సందర్శించ వచ్చును.

# టిడిపి నేతల ఇళ్లపై వైసిపి రాళ్ల దాడి..సిఐకి తీవ్ర గాయాలు..బాష్ప వాయువు ప్రయోగం..



అమరావతి, మే 14 :తాడిపత్రి లో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి తెదేశం నాయకుడు బోయ సూర్యముని ఇంటిపై వైకాపా మూకల దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు . దీంతో ఆగ్రహించిన టిడిపి కార్యకర్తలు ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటిపై దాడికి సమాయత్తమయ్యారు.. పొగ బాంబులతో బయలుదేరిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ను పోలీసులు చెదరగొట్టారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ మురళీకృష్ణ రాళ్ల దాడిలో గాయపడ్డారు..రెచ్చిపోయిన వైసిపి కార్యకర్తలు పోలీసులకు చెందిన వజ్ర వాహనాన్ని ధ్వంసం చేశారు.. దీంతో అదనపు బలగాలను రప్పించి వైసిపి మూకలను అడ్డుకున్నారు పోలీసులు మరోవైపు తాడిపత్రి పట్టణంలో జెసి ప్రభాకర్ రెడ్డి ఇంటిపై వైసిపి కార్యకర్తల రాళ్ల దాడులు చేశారు.. దీంతో ప్రభాకరరెడ్డి వర్గీయులు ఎదురుదాడికి దిగారు అప్రమత్తమైన పోలీసులు వైసిపి కార్యకర్తలను అక్కడ నుంచి తరిమివేశా రు.. ఈ సందర్బంగా వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టీయర్ గ్యాస్ ను ప్రయోగించారు.

# సాగునీటి కాల్వలపై దృష్టి పెట్టండి.. పవన్ లేఖ

**–కాల్వలు పూడికలు, తుప్పలు,**
**–తూటికాడలతో ఉన్నాయి**
**–వాటిని తొలగిస్తేనే చివరి భూములకు నీళ్లు**
**–ఇరిగేషన్ శాఖ అధికారులకు పవన్ లేఖ**

అమరావతి, మే 14 :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాలువల నిర్వహణ పనులపై గత అయిదేళ్లుగా దృష్టి పెట్టలేదని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో విమర్శించారు. సాగునీటి అవసరాలు తీర్చే కాలువలు, వాటికి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలకు అవసరమైన నిర్వహణ, మరమ్మతులు వేసవి సమయంలో చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల హడావిడి ముగిసిన తరుణంలో– మధ్యంతర ప్రభుత్వం ఈ అంశంపై జల వనరుల శాఖతో సమీక్షించాలని కోరారు.

ప్రభుత్వ అధికారులు కాలువలకు సంబంధించిన నిర్వహణ పనులపై దృష్టి సారించాలని పవన్ అన్నారు. రాష్ట్రంలో ఏ పంట కాలువ చూసినా పూడిక చేరిపోయి, తుప్పలు, తూటి కాడలు పెరిగిపోయి ఉన్నాయని చెప్పారు. కాలువలకు నీరు వదిలినా ప్రవాహం ముందుకు వెళ్ళే పరిస్థితి లేదని వివరించారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదన్నారు.

గత ఏడాది పశ్చిమ కృష్ణా డెల్టాలో పంటలు ఎండిపోవడానికి కారణం కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం కూడా ఓ కారణమన్నారు పవన్ కల్యాణ్. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా రైతాంగం నుంచి ఈ సమస్యపైనే ఎక్కువ విజ్ఞాపనలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. జలవనరుల శాఖ యుద్ధ ప్రాతిపదికన కాలువలకీ, లాకులకు మరమ్మతులు ఈ వేసవి ముగిసేలోగా పూర్తి చేయాలన్నారు.. రుతు పవనాలు ప్రవేశించేలోగా పనులు పూర్తయితేనే రైతాంగానికి మేలు జరుగుతుందని జనసేనాని ఆశాభావం వ్యక్తం చేశారు..

### ఏపీలో కూటమిదే విజయం..

ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం తథ్యమని జనసేనాని పవన్ కల్యాణ్ చెప్పారు.. ఈ ఎన్నికల్లో ఓటర్లు తీర్పు స్పష్టంగా ఇచ్చారన్నారు. ప్రధాని మోదీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వారణాసి వెల్లిన పవన్ ఆక్కడ నేడు మీడియాతో మాట్లాడుతూ?. భారీ మెజార్టీతో ఎన్డీయే కూటమి రాష్ట్రంలో గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించేలా పాలన రాబోతోందన్నారు. "ప్రధాని మోదీ గారిపై అపార గౌరవంతో ఆయన ముచ్చటగా మూడోసారి ప్రధాని కావాలనే సంకల్పంతో ఆయనకు మద్దతు తెలియజేసేందుకు వచ్చాను. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లోనూ దూసుకువెళ్తోంది. దేశ అభ్యున్నతికి ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా తోడుగా ఉంటారని భావిస్తున్నాను. రాష్ట్రంలోనూ ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగమనానికి తగిన విధంగా పని చేస్తుంది. ప్రజాపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విజేతగా నిలుపుతాం" అన్నారు.

# ఎక్కడా రీపోలింగ్ అవసరం లేదు : ముకేష్ కుమార్ మీనా

అమరావతి, మే 14 :ఏపీలో ఇంకా 3500 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరుగుతుందని ఏపీ సీఈవో ముకేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 100 నుంచి 200 మంది వరకు ఓటర్లు ఉన్నారన్నారు. పది గంటలకల్లా అన్ని చోట్లా పోలింగ్ ప్రక్రియ పూర్తవుతుందని మీనా వివరించారు. పోలింగ్ శాతం బాగా పెరిగిందని.. గత ఎన్నికల పోలింగ్ శాతం కంటే ఈసారి పోలింగ్ శాతం పెరుగుతుందని ఆశిస్తున్నామని.. ఇప్పుడే పోలింగ్ శాతం చెప్పలేమని తెలిపారు. ఎక్కడా రీ-పోలింగ్ అవసరం లేదని భావిస్తున్నామని ఆయన అన్నారు

17ం స్క్రూట్నీ తర్వాతే రీ-పోలింగ్ విషయంలో నిర్ధారిస్తామన్నారు. రీ-పోలింగ్ కోసం ఎలాంటి రిక్వెస్టులు రాలేదన్నారు. తెనాలి, నరసరావు పేట ఎమ్మెల్యేలను హౌస్ అరెస్ట్ చేశామన్నారు. ఈవీఎం యూనిట్లను స్ట్రాంగ్ రూంలకు తరలిస్తున్నామని.. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఓటర్లు వచ్చారన్నారు. ఈవీఎం మెషీన్లతో కొన్ని ఇబ్బందులు వచ్చాయని.. సాంకేతిక ఇబ్బందులు గతంతో పోల్చుకుంటే తక్కువగా ఉన్నాయన్నారు. బందోబస్తు పెద్ద ఎత్తున పెట్టామన్నారు. సమస్యలు వచ్చిన ఈవీఎంలను వెంటనే మార్చేశామన్నారు.

ఓటర్ల నమోదు ముందుగా చేపట్టడంతో పెద్ద సంఖ్యలో పోలింగ్ నమోదైందని సీఈవో చెప్పుకొచ్చారు.

కొన్ని చోట్ల ఘర్షణలు జరిగినా కట్టడి చేశామన్నారు. పల్నాడులో 12 చోట్ల ఘర్షణలు జరిగాయని.. పల్నాడులో ఒక చోట ఈవీఎంను ధ్వంసం చేశారు.. ఈవీఎంలోని చిప్‌లో డేటా భద్రంగా ఉందన్నారు. ఈవీఎంలను మార్చి మళ్లీ పోలింగ్ ప్రారంభించామన్నారు. అన్నమయ్య జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని.. 11 చోట్ల ఈవీఎంలను ధ్వంసం చేశారన్నారు. అక్కడ మిషన్లు మార్చి పోలింగ్ పునరుద్ధరించామని చెప్పారు.పల్నాడు, అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో అదనపు బలగాలు మోహరించాయన్నారు. పీలేరులో ఏజెంట్ల కిడ్నాప్ ఘటన జరిగినా.. వెంటనే సమస్య పరిష్కరించామన్నారు.

# నకిలీ కాల్స్ - డిఓటి/టిఆర్ఎఐల పక్షాన మీ మొబైల్ నుడిస్‌కనెక్ట్ చేయడం జరుగుతుంది అంటూ వచ్చే బెదరింపు కాల్స్ వేటినైనా ఎత్తకండి

న్యూఢిల్లీ, మే 14:పౌరులు వారి కి నకిలీ కాల్స్ అందితే ఆ కాల్స్ ను ఎత్తవద్దు అంటూ కమ్యూనికేశన్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేశన్స్ (డిఓటి) ఒక సలహా ను ఇచ్చింది. ఆ తరహా కాల్స్ చేసే వారు వారి మొబైల్ నంబర్ ను డిస్‌కనెక్ట్ చేస్తామంటూ బెదరించడమో, లేదా వారి మొబైల్ నంబరు ను ఏవో చట్టవిరుద్ధ కార్యకలాపాల కు గాను దుర్వినియోగ పరచడమో జరుగుతోంది అనేటటువంటి కాల్స్ ను చేస్తూ ఉంటారు అని పేర్కొంది.

ప్రభుత్వ అధికారులు గా చెప్పుకొంటూ (+92-xxxxxxxxxx ) వంటి) విదేశీ మూలాలు కలిగిన మొబైల్ నంబర్ ల నుండి వాట్స్ ఏప్ కాల్స్ వస్తూ ఉన్న విషయం లో కూడాను డిఓటి సలహా పత్రాన్ని జారీ చేసింది.

సైబర్ నేరగాళ్ళు ఆ తరహా కాల్స్ చేయడం ద్వారా సైబర్-అపరాధం/ఆర్థిక మోసాల ను కొనసాగించడానికి వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేయడానికో, లేక బెదరించడానికో ప్రయత్నిస్తారు అని వివరించింది. ఆ విధమైనటువంటి ఫోన్ కాల్ ను తన తరఫున చేసేందుకు అధికారాన్ని డిఓటి/టిఆర్ఎఐ ఎవ్వరికీ ఇవ్వదు అని, ఈ విషయం లో జాగరూకులై ఉండాలని మరియు సదరు మోసపూరితమైన వర్తమానాల ను గురించి సంచార్ సాథీ పోర్టల్ (www.sancharsaathi.gov.in/sfc)లో 'చక్షు (Chakshu) - అనుమానిత మోసపూరిత సందేశాల ను గురించి వెల్లడించడం' తాలూకు సదుపాయం లో నమోదు చేయాలని సూచించింది. ఏదైనా ఆపద చోటు చేసుకొనే కంటే ముందే మేల్కొని, ఆ విధమైన అంశాన్ని డిఓటి కి చేరవేస్తే సైబర్ అపరాధం, ఆర్థిక పరమైన దగా లు మొదలైన కార్యకలాపాల కోసం టెలికం వనరుల ను దురుపయోగం చేయడాన్ని నివారించడం లో డిఓటి కి సహాయకారి కాగలుగుతారు అని పేర్కొన్నది.

పౌరులు అప్పటికే సైబర్ అపరాధం లేదా ఆర్థిక మోసం తాలూకు బాధితులు అయి ఉన్న పక్షం లో, ఆ సంగతి ని సైబర్ అపరాధం సంబంధి హెల్ప్ లైన్ నంబరు అయినటువంటి 1930 కి గాని లేదా లిలిలి.ఇఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని కు గాని తెలియజేయాలి అని కూడా డిఓటి సూచన చేసింది.

అనుమానాస్పదమైన, వంచనాత్మకమైన సందేశాల పైన పోరాటం జరపడం కోసం మరియు సైబర్ అపరాధ సంబంధి కార్యకలాపాల ను అరికట్టడం కోసం వివిధ చర్యల ను తీసుకోవడం జరిగింది. అవి ఈ క్రింది ప్రకారం గా ఉన్నాయి:

ద్రోహ చింత కలిగినటువంటి మరియు ఫిశింగ్ ఉద్దేశ్యం తో కూడినటువంటి ఎస్ఎమ్ఎస్ లను పౌరుల కు పంపించడం లో నిమగ్నం అయిన 52 ప్రధాన ఎన్టిటి లను చక్షు సదుపాయం పరిధి లో అడ్డగించడమైంది.

700 ఎస్ఎమ్ఎస్ కంటెంట్ టెమ్‌ప్లేట్స్ ను పని చేయకుండా చూడడమైంది. టెలికం సేవల సంస్థ ల పరిధుల లో 348 మొబైల్ హేండ్ సెట్స్ ను యావత్తు భారత్ ప్రాతిపదికన నిషేధిత జాబితా లో చేర్చడమైంది.

10,834 అనుమానాస్పద మొబైల్ నంబర్స్ విషయం లో టెలికం ఆపరేటర్ సంస్థ లు ఆయా నంబర్ ల విషయం లో తిరిగి నిర్ధారణ చేయువలసిందిగా కోరడమైంది. వీటిలో 8272 మొబైల్ కనెక్శన్ ల విషయం లో 2024 ఏప్రిల్ 30 వ తేదీ లోపు పునర్ నిర్ధారణ పరం గా వైఫల్యం ఎదురవడం తో, ఆయా కనక్శన్ లను తొలగించడమైంది.

సైబర్ అపరాధం/ఆర్థిక మోసాల లో ప్రమేయం ఉన్నందుకు గాను యావత్తు భారతదేశం ప్రాతిపదిక న 1.86 లక్షల మొబైల్ హేండ్ సెట్స్ ను నిరోధించడమైంది.

డిఓటి/టిఆర్ఎఐ లు పంపుతూ ఉన్నట్లుగా అందేటటువంటి నకిలీ నోటీసు లు, మోసానికి తావు ఉండవచ్చన్న అనుమానం తో కూడిన వర్తమానాలు, ద్రోహ స్వభావం కలిగిన కాల్స్ విషయం లో చైతన్యాన్ని రేకెత్తించేటటువంటి సూచనల ను పత్రికలు, ఎస్ఎమ్ఎస్, ఇంకా సామాజిక ప్రసార మాధ్యమాల ద్వారా ఒక క్రమం తప్పక జారీ చేయడమవుతున్నది.


# బీఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన ప్రతినిధులు

## - ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రోత్సహించడం సరికాదు



ఖమ్మం, మే 14 :(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏమ్మెల్సీ తాతా మధుసూదన్, పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి వారు పరామర్శించారు.

ప్రశాంతమైన రాజకీయాలకు చిరునామాగా ఉన్న మన ఖమ్మం జిల్లాలో ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రోత్సహించడం సరికాదని కాంగ్రెస్ నాయకులను వారు కోరారు. ఎన్నికల సమయంలో సోమవారం తిరుమలాయపాలెం మండలం మెడిదపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బండ్ల రమేష్, వరిగడ్డి వీరబాబు లు కాంగ్రెస్ పార్టీ చేసిన దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ నేతలు పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.




# అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నం

## - కాంగ్రెస్ కు ఓటువేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు
## - జిల్లా,నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,జావేద్




ఖమ్మం, మే 14 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని, సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహమ్మద్ జావేద్ లు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. లోకసభ ఎన్నికల్లో పాల్గొని ప్రజాస్వామ్య వేడుకను విజయవంతం చేసిన అధికారులు, పోలీసు సిబ్బందికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈ ఎన్నికల్లో నూ కాంగ్రెస్ ను ప్రభంజన శక్తిగా నిలిపేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు మట్టా రాగమయికి, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ కి, అశ్వారావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణకి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి, కాంగ్రెస్ గెలుపులో భాగం పంచుకునేందుకు కదం తొక్కుతూ గళం కలిపిన సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలకు, కాంగ్రెస్ తో కలిసి నడిచిన తెలుగు దేశం పార్టీ నాయకులకు, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళుతూ కాంగ్రెస్ కు మరింత ప్రాచుర్యం కల్పించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటు కోసం పోటెత్తిన ఓటరు మహాశయులకు మనస్ఫూర్తి గా కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం పార్లమెంట్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నామని అందుకు సహకరించిన ఖమ్మం పార్లమెంట్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో భారత్, భారత్ న్యాయ్ యాత్రతో ప్రజలు మార్పు కోరుకున్నారని భారీ మెజారిటీతో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని పీఠంపై కూర్చోబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఐదు న్యాయాలను తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఖచ్చితంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15నాటికి రుణ మాఫీ చేస్తామని అంతే కాకుండా ఎన్నికల కోడ్ ముగియగానే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# దేవుళ్లను అడ్డుపెట్టుకుని బీజేపీ రాజకీయం చేస్తోంది: జగ్గారెడ్డి

## -హామీలు ఇచ్చి ఎగనామం పెట్టడంలో బీజేపీ నాయకులు దిట్ట
## -మోసం అంటే ఎలా ఉంటుందో కూడా కాంగ్రెస్‌కి తెలియదన్నారు.
## - చెప్పిన పనిని, ఇచ్చిన మాటను అమలు చేయటం మాత్రమే కాంగ్రెస్ పార్టీది
## -బీఆర్ఎస్ నుంచి 20..బీజేపీ నుంచి 5 మంది ఎమ్మెల్యేలు తమకు టచ్‌లో ఉన్నారు
## -లక్ష్మణ్‌కి పొలిటికల్ చిప్ కారాబ్ అయినట్టు ఉందని జగ్గారెడ్డి ఎద్దేవా
## -తమ పథకాలతో సంతోషంగాఉంటే.. బీజేపీ నాయకులు కన్ఫ్యూజ్ అవుతున్నారు

హైదరాబాద్ మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేవుళ్లను అడ్డుపెట్టుకుని బీజేపీ రాజకీయం చేస్తోందని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు.మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బీజేపీ అవాస్తవాలు మాట్లాడుతోందన్నారు.బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లక్ష్మణ్ పండితుడిలా జాతకాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఆగస్టులో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో పడుతుందని లక్ష్మణ్ ఎలా అన్నారని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారు అనటంలో అర్థం ఏంటి? అని ప్రశ్నించారు. 65 సీట్లు ఉన్న కాంగ్రెస్ ఎందుకు పడిపోతుంది? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తమ పథకాలతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ నాయకులు కన్ఫ్యూజ్ అవుతూ.. ప్రజలను ఎందుకు గందరగోళానికి గురి చేస్తున్నారని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి ఎగనామం పెట్టడంలో బీజేపీ నాయకులని మించిన వారు ఉండరని సెటైర్లు గుప్పించారు. ప్రతి విషయంలో బీజేపీ నేతలు దేవుడిని అడ్డం పెట్టుకుని ప్రగల్భాలు పలుకుతారని జగ్గారెడ్డి విమర్శించారు.మోసం అంటే ఎలా ఉంటుందో కూడా కాంగ్రెస్‌కి తెలియదన్నారు. చెప్పిన పనిని, ఇచ్చిన మాటను అమలు చేయటం మాత్రమే కాంగ్రెస్ పార్టీకి తెలుసునని అన్నారు. తమ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలు మనసు మార్చుకుని రావటం వేరని.. విలీనం వేరని చెప్పారు. ఈ విషయంలో లక్ష్మణ్ రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారని అన్నారు.బీఆర్ఎస్ నుంచి 20 మంది.. బీజేపీ నుంచి 5 మంది ఎమ్మెల్యేలు తమకు టచ్‌లో ఉన్నారని.. ఆ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలా వస్తే తమకు 90 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని చెప్పారు. లక్ష్మణ్‌కి పొలిటికల్ చిప్ కారాబ్ అయినట్టు ఉందని ఎద్దేవా చేశారు. కొత్త చిప్ వేసుకొని రావాలని... కావాలంటే దానికి అయ్యే ఖర్చునూ కూడా కాంగ్రెస్ పార్టీనే ఇస్తుందని జగ్గారెడ్డి సెటైర్లు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని.. ఎక్కడా అధికార దుర్వినియోగం జరగలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో తాము అధికారంలో ఉన్నాం కదా అని ఎవరికి ఇబ్బంది కలిగేంచేలా ప్రవర్తించలేదని చెప్పారు.పోలీసులు వ్యవస్థని దుర్వినియోగం చేయలేదన్నారు. స్వేచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం సక్సెస్ అయిందని తెలిపారు.తమ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు.

# ప్రధాని భాషలో ఊపేమి లేదు..అంతా విషమే ఉంది: జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు గుప్పించారు. 'హిందు- ముస్లిం, మంగళసూత్రం' వంటి విచ్ఛినకర మాటలని ప్రధాని మాట్లాడుతున్నారన్నారు. ప్రధాని భాషలో ఊపేమి(లెహర్) లేదు? అంతా విషమే(జహర్) ఉందన్నారు.ప్రధాని మాట్లాడే బాష ప్రకారం ఆయన అయోమయంలో ఉన్నట్లు అర్థమవుతోంది. కొన్ని సందర్భాల్లో ఆయన హిందు-ముస్లిం గురించి మాట్లాడతారు, లేకపోతే మంగళసూత్రం గురించి మాట్లాడతారని ఆయన తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో పోరాడుతోందని జై రామ్ రమేశ్ అన్నారు.

# సీఎం జగన్ విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్

అమరావతి, మే 14 :సీఎం జగన్‌కు సీబీఐ స్పెషల్ కోర్టు భారీ ఊరట కల్పించింది. సీఎం జగన్ విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి మంజూరు చేసింది. ఈనెల 17వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు కుటుంబంతో కలిసి జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు పర్మిషన్ ఇస్తూ నాంపల్లి సీబీఐ కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. యూకే, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ దేశాలకు వెళ్లేందుకు మాత్రమే పర్మిషన్ ఇచ్చింది.

విదేశీ పర్యటనకు వెళ్లే ముందు వ్యక్తిగత ఫోన్ నంబర్, జీ మెయిల్ వివరాలు కోర్టుకు, సీబీఐకి ఇవ్వాలని జగన్‌ను కోర్టు ఆదేశించింది. కాగా, అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న సీఎం జగన్.. విదేశీ పర్యటనకు వెళ్లేందుకు బెయిల్ షరతులు సడలించి అనుమతి ఇవ్వాలని కోరుతూ నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు.. తాజాగా ఇవాళ పై తీర్పు వెలువరించింది.

# గతంలో టీడీపీకి వచ్చిన 23 సీట్లు కూడా రావు : మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి, మే 14 : ఏపీలో జరిగిన ఎన్నికల సరళిని పరిశీలిస్తే టీడీపీకి 23 సీట్లు కూడా రావని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ ప్రారంభం నుంచి రాత్రి వరకు మహిళలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటుతో వైసీపీ కి మద్దతు తెలిపిందని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ గాలి బలంగా వీచిందని వెల్లడించారు. ల్యాండ్ యాక్ట్ పై టీడీపీ చేసిన ప్రచారాలను రైతులు నమ్మలేదన్నారు. పార్టీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు పలు జిల్లాలో కూటమి దౌర్జన్యాలకు పాల్పడితే వైసీపీ సంయమనం పాటించిందని వివరించారు. ఓటమి భయంతో వైసీపీ మీద టీడీపీ దాడులకు తెగబడుతోందని ఆరోపించారు. విశాఖలో జగన్ సీఎంగా పండుగ లాంటి వాతావరణంలో ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. వైసీపీ విధానాలు నచ్చడంతో ప్రజలు పట్టం కడతారనే నమ్మకం వుందన్నారు.

# ప్రభుత్వ హామీలు అమలయ్యేంత వరకు పోరాటం చేస్తాం : కొప్పుల ఈశ్వర్




హైదరాబాద్, మే 14 : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలాయ్యేంత వరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని చెప్పారు.

సింగరేణి కార్మికులకు ఐటీ మినహాయింపు, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తానని స్పష్టం చేశారు.

# పతంజలి కేసులో నిర్ణయాన్ని రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, మే 14:పతంజలి కంపెనీకి సంబంధించిన తప్పుడు ప్రకటన కేసులో సుప్రీంకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు వ్యక్తిగత హాజరు నుంచి సర్వోన్నత న్యాయస్థానం మినహాయింపును ఇచ్చింది. అఫిడవిట్ దాఖలు చేసేందుకు సైతం సమయం ఇచ్చింది. అఫిడవిట్‌లో తప్పుదోవ పట్టించే ప్రకటనలను వెనక్కి తీసుకోవడానికి పతంజలి ఎలాంటి చర్యలు తీసుకున్నది.. ఉత్పత్తుల స్టాక్స్ గురించి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇండియన్ మెడికల్ అసోసియేసన్ (ఎఓం) దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం విచారణ జరుపుతున్నది.

కోవిడ్ వ్యాక్సినేషన్, అల్లోపతికి వ్యతిరేకంగా పతంజలి ప్రచారం చేసిందని ఐఎంఏ ఆరోపించింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పంతజలిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆరోపించిన తప్పుదోవ పట్టించే ప్రకటనలను పతంజలి ప్రింట్ మీడియాలో ప్రచురించింది.

జనవరి 3, 2024న జరిగిన విచారణలో పతంజలిపై ధిక్కార చర్య తీసుకున్నందుకు బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ధిక్కార నోటీసులు జారీ చేసినా స్పందన లేకపోవడంతో.. ఇద్దరిని వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ క్షమాపణలు కోరారు. ఆ క్షమాపణలను కోర్టు తిరస్కరించింది. తప్పుడు ప్రకటనలపై క్షమాఫనలు కోరుతూ పత్రికల్లో యాడ్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

మళ్లీ 7న విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పతంజలిని మందలించింది. గత నెల 23న జరిగిన విచారణ సందర్భంగా ఐఎంఐకి సైతం సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది.

ఈ విషయం కేవలం ఒక సంస్థకు (పతంజలి) పరిమితం కాదని కోర్టు పేర్కొంది. తప్పుదోవ పట్టించే ప్రకటనల ద్వారా ఉత్పత్తులను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న మిగతా సంస్థలపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. అల్లోపతి వైద్యులు తమ ప్రిస్క్రిప్షన్‌లో నిర్దిష్ట బ్రాండ్‌ల ఖరీదైన మందులను ఎందుకు సూచిస్తారని.. ఐఎంఏను ప్రశ్నించింది.

తెలిసి ఖరీదైన మందులను రాసే వైద్యుల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలనే నిబంధన ఉందా? అంటూ జాతీయ వైద్య కమిషన్‌ను ప్రశ్నించింది సుప్రీంకోర్టు. మీరు ఒకరిని వేలెత్తి చూపిస్తే.. మరో నాలుగు వేళ్లు మీ వైపు చూస్తాయని కోర్టు పేర్కొంది. అయితే, సుప్రీంకోర్టు వ్యాఖ్యలు దురదృష్టకరమని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌వీ అశోకన్ పేర్కొనగా.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన కోర్టు.. నోటీసులు పంపుతూ సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

# రీహాబిలిటేషన్ సెంటర్ కోసం చేతులు కలిపిన కేర్ హాస్పిటల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్




హైదరాబాద్, మే 14 : భారతదేశంలో సుప్రసిద్ధ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ చైన్ గా వెలుగొందుతున్న కేర్ హాస్పిటల్స్, తమ బంజారాహిల్స్ యూనిట్ లో అత్యాధునిక స్పోర్ట్స్ మెడిసిన్, రీహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభించటం ద్వారా ఒక ప్రతిష్టాత్మక మైలురాయిని చేరుకుంది. అథ్లెట్స్, చురుకైన జీవనశైలి కలిగిన వ్యక్తుల కోసం ప్రత్యేకీకరించిన ఆరోగ్య సంరక్షణ లో మార్పును ఈ కేంద్రం తీసుకురానుంది. ఈ కేంద్రాన్ని సన్ రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్స్ హెన్రిచ్ క్లాసెన్, మార్కో జాన్సెన్, నితీష్ కుమార్ రెడ్డి, షాబాజ్ అహమ్మద్ లు వరుణ్ ఖన్నా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్, జస్దీప్ సింగ్ గ్రూప్ సీఈఓ, కేర్ హాస్పిటల్స్, డాక్టర్ సంజీబ్ కుమార్ బెహ్రా, హెచ్ ఓ డి ఆర్థోపెడిక్స్ అండ్ జాయింట్ రీప్లేస్మెంట్, ఇతర క్లినికల్ నిపుణులు, అతిథుల సమక్షంలో ప్రారంభించారు.

ఈసందర్భంగా క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ? తాము స్పోర్ట్స్ మెడిసిన్, రీహాబిలిటేషన్ ను పునర్నిర్వచించే ప్రయాణం ప్రారంభించామన్నారు. కేవలం అథ్లెట్స్ మాత్రమే కాదు, చురుకైన జీవన శైలిని కోరుకుంటున్న ప్రతి ఒక్కరికీ ఇది సేవలను అందించనుందన్నారు. కేవలం గాయాలకు చికిత్స అందించటం మాత్రమే కాకుండా, నివారణ పై దృష్టి సారించటం , రీహాబిలిటేషన్, మెరుగైన ప్రదర్శన కనబరచడంలో తోడ్పడటంతో సహా సమగ్రమైన సంరక్షణ అందించడం పై తాము దృష్టి సారించామన్నారు.కేర్ హాస్పిటల్స్ సీఈఓ జస్దీప్ సింగ్ మాట్లాడుతూ ఈ ప్రారంభంతో స్పెషలైజ్డ్ కేర్ లోని ఖాళీలను పూరించటం తాము లక్ష్యంగా చేసుకున్నామన్నారు. అథ్లెట్స్, చురుకైన జీవనశైలి కలిగిన వ్యక్తులు, వారు వున్న ప్రాంతాలతో సంబంధం లేకుండా అవసరమైన మద్దతు అందుకోగలరని భరోసా అందిస్తున్నామన్నారు.

# అన్నింటికంటే దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉపరాష్ట్రపతి పౌరులను కోరారు



న్యూఢిల్లీ, మే 14:భగవద్గీత యొక్క శాశ్వతమైన బోధనల నుండి మార్గదర్శకత్వం తీసుకుంటూ, అన్నింటికంటే దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉపరాష్ట్రపతి ఈరోజు పౌరులను కోరారు. అనిశ్చితి మధ్య గీత యొక్క కాలాతీత జ్ఞానాన్ని మార్గనిర్దేశం చేస్తూ, శ్రీ ధంఖర్ గీత ఉత్కృష్టత, ఆధ్యాత్మికత, మతతత్వం, మీ కర్తవ్యం పట్ల నిబద్ధత మరియు స్వీయ నుండి మిమ్మల్ని దూరం చేసే మార్గాన్ని ప్రకాశింపజేస్తుందని ఉద్ఘాటించారు.

పార్లమెంట్ హౌస్‌లో భగవద్గీతపై డాక్టర్ సుభాష్ కశ్యప్ యొక్క వ్యాఖ్యానం విడుదల సందర్భంగా శ్రీ ధంఖర్ ప్రసంగిస్తూ, గీత నుండి స్ఫూర్తిని పొందుతూ రాజ్యాంగం యొక్క అసలైన ప్రతిలోని 22 సూక్ష్మచిత్రాలు లేదా మినీ పెయింటింగ్‌లపై దృష్టిని ఆకర్షించారు. పార్ట్ 4 యొక్క రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలపై దృష్టి సారించి, అతను భగవద్గీత బోధనలకు లోతైన పోలికను చూపాడు, ఇక్కడ కురుక్షేత్ర యుద్ధభూమిలో అర్జునుడికి శ్రీకృష్ణుడు జ్ఞానాన్ని అందించాడు.

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో డాక్టర్ కశ్యప్ యొక్క అపారమైన అనుభవాన్ని ఎత్తిచూపుతూ, శ్రీ ధంఖర్ మాట్లాడుతూ, సంకీర్ణం యొక్క దుస్థితిని డాక్టర్ కశ్యప్ చూశారని, 2014లో ఆ సంకీర్ణం నుండి ఉపశమనం లభించిందని ఆయన పేర్కొన్నారు. డా. సుభాష్ కశ్యప్ మీద పద్మభూషణ్ బాగా సంపాదించారు.

డాక్టర్ కశ్యప్ యొక్క రాజ్యాంగ నైతికత, ఔచిత్యము, ఉన్నతమైన నైతిక విలువలను మెచ్చుకుంటూ, శ్రీ ధంఖర్ తాను ఎన్నడూ రాజకీయ కోణం నుండి సమస్యలను చూడలేదని, బదులుగా తన అభిప్రాయాలను దృఢ నిశ్చయంతో మరియు నిక్కచ్చిగా కలిగి ఉన్నానని పేర్కొన్నాడు.

IMF, ప్రపంచ బ్యాంకు వంటి ప్రపంచ సంస్థలు జాతీయ వ్యవహారాల నిర్వహణకు సంబంధించి భారతదేశాన్ని నిర్దేశించే సమయాన్ని ప్రతిబింబిస్తూ, ఫ్రాన్స్, UK, కెనడా వంటి ఆర్థిక వ్యవస్థలను అధిగమించి భారతదేశం 5వ అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా అవతరించిన ప్రపంచ ఆర్థిక దృశ్యం మారుతున్న తీరుపై శ్రీ ధంఖర్ దృష్టిని ఆకర్షించారు. బ్రెజిల్.

కాశ్మీర్ యొక్క పర్యాటక దృశ్యంలో సంభవించే పరివర్తన మార్పును హైలైట్ చేస్తూ, శ్రీ ధంఖర్ కాశ్మీర్ యొక్క సుందరమైన లోయలో పర్యాటకుల యొక్క విశేషమైన ప్రవాహంపై మరింత ప్రతిబింబించాడు, ఇది గత ట్రెండ్‌ల నుండి గణనీయమైన నిష్క్రమణను సూచిస్తుంది.

# ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది : మోదీని నిలదీసిన ఖర్గే



న్యూఢిల్లీ, మే 14: యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ తన హామీని నిలబెట్టుకున్నారా అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు. మోదీతో దేశానికి మేలు జరుగుతుందని చెబుతున్న కాషాయ నేతలు భగ్గుమంటున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్, గోధుమల ధరల గురించి ఏమంటారని నిలదీశారు.మోదీ హయాంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్గే మంగళవారం యూపీలోని గోరఖ్‌పూర్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు.బీజేపీ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే బీజేపీ నేతలు మాత్రం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగాల పేరుతో అందలం ఎక్కిన మోదీ ఆపై ఉపాధి కల్పనను విస్మరించారని, ఈ విషయంలోనూ కాషాయ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# క్రికెట్ ఆడుతుండగా పిడుగుపడి ఒకరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

నల్గొండ, మే 14 : నల్లగొండ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపడి ఓ యువకుడు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన త్రిపురారం మండలం నీలాయగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతుండగా ఒక్కసారిగా వర్షం పడటంతో అందరూ చెట్టు కిందకు వెళ్లడంతో పిడుగుపడి మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కల్వర్టును ఢీకొని లారీ డ్రైవర్ మృతి.. న్యాయం చేయాలని బంధువుల ఆందోళన

సిద్దిపేట, మే 14 : జనగామ–సిద్దిపేట జాతీయ రహదారిలోని తాడూరు క్రాసింగ్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టును ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండంఆకునూరు గ్రామానికి చెందిన ఎండీ.యాకూబ్ పాషా(29) అనే యువకుడు లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తన వ్యక్తిగత పనుల నిమిత్తం బైక్ పై సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో నిర్మాణంలో ఉన్న కల్వర్టు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. జాతీయ రహదారి పై నిర్మిస్తున్న కల్వర్టు వద్ద ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో యువకుడు కల్వర్టును ఢీకొని మృతి చెందాడు.

కల్వర్టు వద్ద ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చేర్యాల పట్టణంలోని జాతీయ రహదారి పై కుటుంబ సభ్యులు, లారీ డ్రైవర్లతో కలిసి సీపీఐ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..పాషా కుటుంబానికి రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని లేని పక్షంలో మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# పల్నాడు జిల్లాలో పోలీసు యంత్రాంగం దారుణంగా విఫలం : మంత్రి అంబటి రాంబాబు



అమరావతి, మే 14 :ఏపీ మంత్రి అంబటి రాంబాబు పోలీసు యంత్రాంగంపై మండిపడ్డారు. నిన్న జరిగిన ఎన్నికల్లో పల్నాడు జిల్లాలో విఫలమైందని ఆరోపించారు. టీడీపీ నాయకులు ఎన్నికల్లో అరాచకాలకు ఎ ా ల ్ప డ ్ ు త ్ ు ం ట ే పోలీసులుస్పందించలేదని అన్నారు. అభ్యర్థిగా తనను కూడా పోలింగ్ బూత్ లల్లో తిరుగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు . తన నియోజకవర్గంలోని దమ్మాలపాడు, నార్నేపాడులో రిగ్గింగ్ జరిగిందని, ఇక్కడ రీ పోలింగ్ జరుపాలని డిమాండ్ చేశారు.

సత్తెనపల్లి, నరసారావుపేట నియోజకవర్గంలో కనివినీ రీతిలో హింస జరిగిందని ఆరోపించారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేస్తే స్పందించ లేదని మండిపడ్డారు. జిల్లా పోలీసు యంత్రాంగం టీడీపీ నాయకులతో కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు వ్యక్తం చేశారు.

రాంబాబు అనే రూరల్ ఎస్ఐ డబ్బులు తీసుకుని టీడీపీకి అనుకూలంగా పనిచేశారని ఆరోపించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో పోలీసుల ఆగడాలపై ఎన్నికల సంఘం అధికారులు విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. అసలు ప్రభుత్వంలో ఉన్నామా లేమా అనే దుస్థితి వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో మహిళల ఓటింగ్ శాతం పెరుగడం వల్ల అధికార వైసీపీకి అనుకూలంగా ఓటింగ్ జరిగిందని భావిస్తున్నామని మంత్రి వెల్లడించారు. వైసీపీ అందించిన ప్రభుత్వ పథకాలను మెచ్చి 70 శాతం మంది మహిళలు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేశారని తెలిపారు.

# రాజకీయాల్లోనూ సత్తా చాటతా : నామినేషన్ దాఖలు చేసిన బాలీవుడ్ క్వీన్



న్యూఢిల్లీ, మే 14:మండి లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ నామినేషన్ దాఖలు చేశారు. మండి ప్రజల ప్రేమానురాగాలే తనను ఇక్కడికి రప్పించాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కంగనా వెంట ఆమె తల్లి, సోదరి ఉన్నారు. సినిమాల్లో రాణించిన తరహాలోనే రాజకీయాలపైనా తనదైన ముద్ర వేస్తానని కంగనా రనౌత్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అన్ని రంగాల్లో మహిళలు సత్తా చాటుతున్నారని, మండి మహిళలు సైన్యం, విద్యా, రాజకీయాల్లో రాణిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక వైఖరితో ముందుకెళ్లడం ఆందోళన రేకెత్తిస్తోందని చెప్పారు.

ఇక కంగనాకు మద్దతుగా ప్రజలు తరలివస్తున్నారని, ఇక్కడ తమ విజయం ఖాయమని నటి తల్లి ఆశా రనౌత్ ఆశాభావం వ్యక్తం చేశారు. కంగనా నూతన ప్రస్థానం సందర్భంగా తాను శుభాకాంక్షలు తెలుపుతున్నానని నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఆవె సోదరి రంగోలి రనౌత్ పేర్కొన్నారు. కంగనా విజయాన్ని ఇక్కడకు హాజరైన భారీ జనసందోహమే వెల్లడిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

# MDL 250 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్మారక నాణాన్ని విడుదల



న్యూఢిల్లీ, మే 14:ఈరోజు 250 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండున్నర శతాబ్దాల పాటు సాగిన అసాధారణ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంది. 1774లో ఒక చిన్న డ్రై డాక్‌గా ఒక వినయపూర్వకమైన ప్రారంభం నుండి, 1934లో దాని విలీనం వరకు, ఆపై, 1960 నుండి భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దాని సారథ్యం, MDL యొక్క 250 సంవత్సరాలు పూర్తి చేయడం ఒక మైలురాయి, ఇది స్థితిస్థాపకత, పెరుగుదల మరియు సహనానికి నిదర్శనం. వారసత్వం."

అపారమైన ప్రాముఖ్యత కలిగిన ఈ సందర్భాన్ని పురస్కరించుకుని MDL ఈరోజు MPA నుండి సేకరించిన ప్రక్కనే ఉన్న భూమిని ప్రారంభించడం, స్వదేశీ మిడ్‌జెట్ సబ్‌మెరైన్ 'అరోవానా' యొక్క నమూనాను ప్రారంభించడం, సోలార్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ బోట్‌ను ప్రారంభించడం, ఓఆఒ యొక్క స్మారక కాయిన్‌ను విడుదల చేయడం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించింది. సంవత్సరాలు పూర్తయ్యాయి మరియు పగటిపూట సాంకేతిక సదస్సు నిర్వహించడం.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే హాజరయ్యారు. ముంబయి పోర్ట్ అథారిటీ నుంచి సేకరించిన భూభాగాన్ని రక్షణ కార్యదర్శి లాంఛనంగా ప్రారంభించారు. కొత్త బిల్డ్‌లు, వివిధ రకాల ఓడల మరమ్మతులు / రీఫిట్‌ల ఏకకాల నిర్మాణం ఉ అవుట్‌ఫిట్‌ల కోసం ఈ సదుపాయం అభివృద్ధి చేయబడుతుంది. కొత్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వివిధ ప్రాజెక్టులను ఏకకాలంలో అమలు చేయడానికి ఓఆఒకి తగిన బ్యాండ్‌విడ్త్‌ను ఇస్తుంది.

ఈరోజు డిఫెన్స్ సెక్రటరీ ప్రారంభించిన 'అరోవానా' అనే మిడ్‌గెట్ సబ్‌మెరైన్ ప్లాట్‌ఫారమ్ డిజైన్ మరియు హల్‌ను ఓఆఒ విజయవంతంగా పూర్తి చేసింది. ఓఆఒ విదేశీ డిజైన్‌తో 1984 నుండి జలాంతర్గాములను నిర్మిస్తోంది. ఓఆఒ స్వదేశీ సంప్రదాయ జలాంతర్గామి రూపకల్పన మరియు అభివృద్ధిని కూడా ప్రారంభించింది. మిడ్జెట్ జలాంతర్గామి భావనకు రుజువుగా అభివృద్ధి చేయబడుతోంది. 2028 నాటికి పూర్తి స్థాయి సంప్రదాయ జలాంతర్గామి రూపకల్పనకు ఈ బృందం సమాంతరంగా పని చేస్తోంది.

రక్షణ కార్యదర్శి సోలార్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ బోట్‌ను 11 నాట్ల గరిష్ట వేగంతో రూపొందించారు మరియు స్వదేశీ సాంకేతిక భాగస్వామితో కలిసి అభివృద్ధి చేశారు. రన్నింగ్ ఖర్చు డీజిల్ బోట్‌లో దాదాపు 1/10వ వంతు మరియు నిర్వహణ ఖర్చు కూడా చాలా తక్కువ.

అదనంగా, "హాజఅఊఎ" అనే 24 పాక్స్ ఫ్యూయెల్ సెల్ ఎలక్ట్రిక్ ఫెర్రీ, ఓఆఒచే రూపొందించబడింది మరియు స్వదేశీ సాంకేతిక భాగస్వామితో కలిసి అభివృద్ధి చేయబడింది, ఇది కూడా డిఫెన్స్ సెక్రటరీచే ప్రారంభించబడింది. దీని అధునాతన సాంకేతికత సున్నా ఉద్గారాలను కలిగి ఉంది, తక్కువ ధ్వని సంతకాలు, శుభ్రమైన జలమార్గాలకు దారి తీస్తుంది మరియు పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుంది.

శ్రీ అరమనే "ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ ఫ్యూచర్ ఆఫ్ షిప్ బిల్డింగ్" అనే అంశంపై టెక్నికల్ సెమినార్‌ను కూడా ప్రారంభించారు. ఓఆఒ ఉనికి యొక్క 250 సంవత్సరాల జ్ఞాపకార్థం, ఓఆఒ యొక్క గొప్ప చరిత్ర మరియు సుసంపన్నమైన వారసత్వాన్ని గౌరవించేలా రూపొందించిన ఖఃఎ ద్వారా విడుదల చేయబడిన ఒక నాణేన్ని కూడా డిఫెన్స్ సెక్రటరీ విడుదల చేసారు. MDLను అభినందిస్తూ, రక్షణ కార్యదర్శి MDLభారతదేశ కిరీటంలో ఒక విలువైన ఆభరణమని మరియు నౌకాదళం మరియు వాణిజ్య ప్రయోజనాల కోసం సామర్థ్యాలను పెంపొందించడంలో అపారమైన సహకారం అందించిందని పేర్కొన్నారు. MDL దేశంలోనే అతిపెద్ద షిప్‌యార్డ్ అని, భారత నావికాదళం యొక్క ఆస్తులకు అత్యధికంగా సహకరిస్తున్నదని ఆయన అన్నారు.

# నగరానికి చేరుకుంటున్న ప్రజలు.. ప్రయాణికులతో కిక్కిరిసిన మెట్రో రైళ్లు

హైదరాబాద్, మే 14 : తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిశాయి. ఓటేస్తానికి సొంతూర్లకు వెళ్లిన ప్రజలు తిరిగి నగర బాట పట్టారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో మంగళవారం తెల్లారేసరికి నగరానికి చేరుకున్నారు. దీంతో ఉదయం 5.30 నుంచి సిటీ బస్సులు, మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోతున్నాయి. ఎల్బీ నగర్ నుంచి మియాపూర్, బీహెచ్ఈఎల్ వెళ్లేవారు మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్నారు.

# సిబియస్ఇ 10, 12 ఫలితాల్లో అల్ఫోర్స్ జయకేతనం

## -అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

కరీంనగర్, మే 14 : (నేటినిజం ప్రతినిధి) సిబియస్ఇ 10, 12 తరగతి




ఫలితాల్లో ఆల్ఫోర్స్ జయకేతనం ఎగురవేసింది. సోమవారం విడులైన ఫలితాలలో సిబియన్ఇ కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం చాలా గొప్ప విషయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల విజయోత్సవ సభకు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ అల్ఫోర్స్ సిబియస్ఇ 10వ తరగతితో పాటు 12వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉతీర్ణత సాధించినదని తెలిపారు. విద్యార్థులు అత్యుమ మార్కులను సాధించారని చెప్పారు. చక్కటి ప్రణాళికలతో, నిరంతర పర్యవేక్షణతో విద్యార్థులకు పలు దశల్లో పలు పరిక్షలు నిర్వహించి, అంశాలలో పట్టు సాధించే విధంగా చేశామని అందుకు ఫలితంగా సిబియన్ఇ ఫలితల్లో పైచేయి సాధించడమే అని చెప్పారు. 10వ తరగతి ఫలితాలలో వి.శ్రేయాష్ రెడ్డి, జె. చైత్ర 500 మార్కులకు 493 మార్కులు సాధించి 98.6 శాతంతో అగ్రస్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకోవడం జరిగినదని చెప్పారు. ఎ. అక్షయ 487 మార్కులు, ఎం. లక్ష్మి నంయుక్త 487 మార్కులు, 97.4 శాతం, జి. సహస్ర, డి. రుత్విక్, జి. లాన్యశ్రీ 486 మార్కులు 97.2 శాతం, జె. నరయు, టి. స్వరజ్ఞ 485 మార్కులు 97 శాతం, తదితర విద్యార్థులు చాలా ప్రశంసనీయ మార్కులు సాధించడం చాలా అభినందనీయమని చెప్పారు. 219 మంది విద్యార్థులకు గాను 89 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించారని, 100 శాతం ఉతీర్ణత సాధించినదని తెలిపారు. 12వ తరగతి ఫలితాలలో యన్. హేమంత్ 483 మార్కులు సాధించి 96.6 శాతంతో అగ్రస్థానంలో నిలిచాడని, సుబోద్ చౌదరి 476 మార్కులు 95.2 శాతం, సాయి మంజునాథ్ రెడ్డి 476 మార్కులు 95.2శాతం, జి. లహరి 476 మార్కులు 95.2 శాతం, వి. శ్రీముఖి 472 మార్కులు 94.4 శాతం సాధించారని తెలిపారు. 12 మంది విద్యార్థులు 90 శాతంపైగా మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేస్తు 100 శాతం ఉతీర్ణత సాధించడం గొప్పనైనదని చెప్పారు. అద్భుత విజయాలకై ఎల్లవేళల కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విజేతలందరికి పుష్పగుచ్చాలని అందజేసి, భవిష్యత్లో మరిన్ని విజయాలను నవోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమావేశం




రాజన్న సిరిసిల్ల, 14:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్లలో పూర్వ విద్యార్థుల సమావేశం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిపై, ఈ సంవత్సరం అడ్మిషన్లు జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, మన కళాశాలలో ప్రతి సంవత్సరము జరుపుకొను బంగారు పతకాల ప్రధానోత్సవం జరపాలని, దానికి పూర్వ విద్యార్థుల సంఘం చేదోడు వాదోడుగా సహకరించాలని కోరారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు అందరూ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారము, కళాశాలలో బంగారు పథకాల ప్రధానోత్సవం ఈ సంవత్సరం కూడా ఈ నెలలోనే జరపడానికి తోడ్పడతామని సూచించారు. సంఘం సభ్యులు కళాశాల విద్యార్థులతో ముఖాముఖిగా కళాశాల సమస్యలపై చర్చించి, విద్యార్థులు కష్టపడి చదువుకొని వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణమాచార్యులు, సత్యనారాయణ రెడ్డి, వాసర వేణి పరుశరాములు, జయవర్ధన్, సంఘం బాధ్యులు, కళాశాల అధ్యాపకులు, 50 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కథలాపూర్ బీజేపీ కార్యకర్త మల్లేశ్ పై బీఆర్ఎస్ మూకల దాడి

## -కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు

## -గాయపడ్డ మల్లేశ్ ను పరామర్శించిన బండి సంజయ్

కరీంనగర్, మే 14 : (నేటినిజం ప్రతినిధి) కథలాపూర్ మండంలోని చింతకుంటలో బీఆర్ఎస్ మూకల దాడిలో గాయపడి కరీంనగర్ లోని



ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లేశ్ ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అసలేం జరిగిందని మల్లేశ్, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వాళ్లు చెప్పిన దాని ప్రకారం... "పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజైన సోమవారం నాడు బీఆర్ఎస్ మండల జడ్పీటీసీ భూమయ్యసహా 50 మంది బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల నిబంధనలకు విరుద్దంగా బీఆర్ఎస్ కు ఓటేయాలని ప్రచారం చేస్తూ.. పెద్ద ఎత్తున జనాన్ని వాహనాల్లోకి తీసుకెళుతుండగా మల్లేశ్ ఎదురుపడ్డారు. దీంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ మూకలు మల్లేశ్ ను వాహనంతో గుద్దడంతోపాటు అతను కింద పడగానే దాదాపు 50 నుండి 60 మంది కార్యకర్తలు మూకుమ్మడిగా మల్లేశ్ పై పిడిగుద్దులతో దాడి చేశారు. కొందరు రాళ్లను చేతిలో పట్టుకుని నడుం భాగంలో విచక్షణా రహితంగా కొట్టి చంపేందుకు యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ శ్రేణులు అక్కడికి రావడంతో బీఆర్ఎస్ నేతలు వెళ్లిపోయారు. వెంటనే బీజేపీ నేతలు మల్లేశ్ ను కరీంనగర్ ఆసుపత్రిలో చేర్చారు. తీవ్రంగా గాయాలపాలైన మల్లేశ్ మరికొద్ది రోజులు ఆసుపత్రిలోనే చికిత్స పొందాల్సి ఉందని డాక్టర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ఆసుపత్రి నుండే నేరుగా స్థానిక డీఎస్పీకి ఫోన్ చేసి దాడి చేసిన జడ్పీటీసీ భూమయ్యసహా దుండుగలను తక్షణమే అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. అనంతరం మల్లేశ్ ను ఉద్దేశించి 'నువ్వేం బాధపడకు. నేను నీకు అండగా ఉంటా. బీజేపీ మొత్తం నీ వెనుక ఉంది. నీపై దాడి చేసిన వాళ్ల సంగతి చూద్దాం. వాళ్లను అరెస్ట్ చేయించి జైలుకు పంపిద్దాం."అంటూ భరోసా ఇచ్చారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ విజయం తథ్యం

## -బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర

కరీంనగర్, మే 14 : (నేటినిజం ప్రతినిధి) ప్రజల మనసులో భారతీయ జనతా పార్టీ కి సుస్థిర స్థానం ఏర్పడిందని, జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మారుమూల పల్లె ప్రాంతాలకు కూడా చేరిందని, పల్లెల్లో, గ్రామాల్లో బిజెపి హవా కొనసాగిందని, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ విజయం తథ్యమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. సోమవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్లు బిజెపిని అస్థిరపరచడానికి, ఓటర్లను మద్యం డబ్బుతో ప్రలోభ పెట్టడానికి అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. తెలంగాణలో బిజెపి ఎక్కడుందన్న వాళ్లకు ఎన్నికల్లో సమాధానం దొరుకుతుందన్నారు. ప్రతి పల్లెకు, గ్రామానికి బిజెపి చేరిందని, ప్రజల మనసులో మోడీ ప్రభుత్వం పై చెరగని సుస్థిర స్థానం ఏర్పడిందన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం ఉండాలి, కరీంనగర్లో ఎంపీ బండి సంజయ్ యే ఉండాలనే ఆకాంక్ష ప్రజలందరిలో కనిపించిందని, అందుకే జరిగిన ఎన్నికల్లో ప్రజలంతా బిజెపి వైపు చూశారని తెలిపారు. కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఒక్కడిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ లు అనేక కుట్రలు చేశారని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మత రాజకీయాలతో రెచ్చగొట్టిన, ప్రస్తుత ముఖ్యమంత్రి రిజర్వేషన్ల రద్దు అంశంతో ప్రజలను రెచ్చగొట్టాలని ప్రయత్నం చేసిన అవి ఫలించ లేదన్నారు. ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ విజయం తథ్యమని, ఆయన భారీ మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం, మోడీ, బండి సంజయ్ కుమార్ పై నమ్మకంతో కరీంనగర్ పార్లమెంట్లో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# త్వరలో పెండ్లి చేసుకుంటాను".కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వెల్లడి

హైదరాబాద్ మే 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ''త్వరలో పెండ్లి చేసుకుంటాను''. స్వయంగా ఈ విషయాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీనే వెల్లడించారు. రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు పోటీ చేస్తున్న రాహుల్ గాంధీ తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు పెండ్లి ఎప్పుడు చేసుకుంటారు అని రాహుల్ ను ప్రశ్నించగా ఆయన నవ్వుతూ త్వరలో పెండ్లి చేసుకోవాలి అంటూ బదులిచ్చారు. దీనిరి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గతంలో పెళ్లిపై స్పందించిన రాహుల్.. తాను ప్రజలక, కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా అంకితభావంతో ఉన్నానని, పెళ్లికి స్థానం లేదన్నారు. 53 ఏళ్ల రాహుల్ గాంధీ పెండ్లి విషయంలో ఓ అభిమాని సోనియా గాంధీ అడగగా..మీరే మంచి అమ్మాయిని చూడండి.. అంటూ సమాధానం ఇచ్చారు.

# గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శ



రాజన్న సిరిసిల్ల, 14:(నేటినిజం ప్రతినిధి): భీమారం మండలం మోత్కరావుపేట గ్రామానికీ చెందిన భూమల్ల గణేష్ దుబాయిలోని అలెన్ ఏరియాలో ప్రమాదవశాత్తు మ్యాన్ హాల్ లో పడి మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని, తాత్కాలిక సహాయంగా పదివేల రూపాయలు అందజేశారు. పార్థివ దేహాన్ని త్వరగా తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు

# కరీంనగర్ బండి సంజయ్ సందడి

## -బైక్ పై మేనల్లుడితో షికార్లు

కరీంనగర్, మే 14 : (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణంలో మంగళవారం బండి



సంజయ్ సందడి చేశారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో మేనళ్ళుల్లుడు శ్రీనిక్ బాబుతో కలిసి బైక్ పై బేకరీకి వెళ్లి, స్నాక్స్ తింటూ కాలక్షేపం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కు తిరిగి వెళ్తానని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బండి సంజయ్ రోడ్లపై కనపడడంతో ప్రజలు ఆసక్తి కనబరిచారు.

# లిక్కర్ పాలసీ నిందితుల జాబితాలో ఆప్ పార్టీని చేరుస్తాం..! కోర్టుకు తెలిపిన ఈడీ..!

న్యూఢిల్లీ, మే 14: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీకి చిక్కులు తప్పేలాల లేవు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రితో సహా పలువురు నాయకులు అరెస్టయిన విషయం తెలిసిందే. తాజాగా ఆ పార్టీని సైతం నిందితుల జాబితాలో ఈడీ చేర్చబోతున్నది. ఈ విషయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) మంగళవారం ఢిల్లీ హైకోర్టుకు వెల్లడించింది. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌ను ఈడీ వ్యతిరేకించింది.

ఈ సందర్భంగా ఈడీ తరపున న్యాయవాది మాట్లాడుతూ తదుపరి ఛార్జ్‌షీట్‌లో ఆప్ పార్టీని సైతం సహ నిందితుడిగా చేర్చబోతున్నట్లు తెలిపారు. ఈ కేసులో అభియోగాలను నమోదు చేసే ప్రక్రియను జాప్యం చేసేందుకు నిందితులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అయితే, సిసోడియా తరఫున సీనియర్ న్యాయవాది దయన్ కృష్ణన్ వాదనలు వినిపించారు. కేసు త్వరలో ప్రారంభమయ్యే అవకాశం లేదని.. కేసుల విచారణ ఇంకా కొనసాగుతుందని.. అరెస్టులు కొనసాగుతున్నా ఏమాత్రం పురోగతి లేదన్నారు. విచారణ కూడా తుది దశకు చేరలేదన్నారు.

సిసోడియా విచారణను ఆలస్యం చేస్తున్నారన్న వాదనలను ఆయన తప్పుపట్టారు. విచారణను ఈడీ ఆలస్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి దీనిపై నిర్ణయాన్ని ప్రస్తుతానికి రిజర్వ్ చేశారు. నిందితుల జాబితాలో ఆప్ పార్టీని చేర్చితే.. చరిత్రలో తొలిసారిగా ఓ జాతీయ పార్టీ పేరును నిందితులుగా ప్రస్తావించినట్లవుతుంది. మద్యం కుంభకోణంలో ప్రధాన లబ్ధిదారు అయినప్పుడు.. నిందితుల జాబితాలో ఆ పార్టీని ఎందుకు చేర్చలేదని గతేడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అయితే, మద్యం పాలసీ కేసులో రూ.100కోట్లు ముడుపులను ఆమ్ ఆద్మీ పార్టీ 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వినియోగించిందని ఈడీ ఆరోపించింది.

# 2024 పూర్తి సంవత్సరానికి 10 నుండి 20 శాతం ఆదాయ వృద్ధిని ఆశిస్తున్న లానెక్సెస్

హైదరాబాద్, మే 14 : స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ లానెక్సెస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయాలు 10 – 20 శాతం మధ్య పెరుగుతాయని అంచనా వేసిం ది ? మొదటి త్రైమాసిక ఫలితాలు రసాయన పరిశ్రమలో బలహీనమైన ప్రపంచ ఆర్థిక వాతావరణం కారణంగా ఇప్పటికీ ప్రభావితమయ్యాయి.మొదటి త్రైమాసికంలో అమ్మకాలు 15.4 శాతం పడిపోయాయి. యూరో 1.899 బిలియన్లతో ఉన్న మునుపటి సంవత్సరం అదే త్రైమాసికంతో పోల్చితే యూరో 1.607 బిలియన్లకు అమ్మకాలు చేరుకున్నాయి. ఈబీఐటీడీఏ ప్రీ ఎక్సప్షనల్స్ యూరో 101 మిలియన్ల వద్ద ఉంది. అందువల్ల మునుపటి సంవత్సరం యూరో 189 మిలియన్ల కంటే 46.6 శాతం తక్కువ. ఆదాయాల క్షీణతకు ప్రధాన కారణాలు తక్కువ అమ్మకాల ధరలు, అనేక కస్టమర్ పరిశ్రమలలో బలహీనమైన డిమాండ్ కొనసాగడం. అయితే, 2023 నాల్గవ త్రైమాసికంతో పోలిస్తే, కొంచెం అప్ వర్డ్ ట్రెండ్‌కి సంబంధిం చిన సంకేతాలు ఉన్నాయి – ప్రధానంగా విక్రయించబడిన పరిమాణాల పెరుగుదల కారణంగా. మునుపటి త్రైమాసికంతో పోలిస్తే, అమ్మకాలు యూరో 1.436 బిలియన్ల నుండి యూరో 1.607 బిలియన్లకు 11.9 శాతం పెరిగాయి, అయితే ఈబీఐటీడీఏ ప్రీ ఎక్సప్షనల్స్ 2023 నాల్గవ త్రైమాసికంలోని యూరో 97 మిలియన్లతో పోలిస్తే 4.1 శాతం పెరిగి యూరో 101 మిలియన్లకు చేరుకున్నాయి. అడ్వాన్స్‌డ్ ఇంటర్మీడియట్‌లు (+54 %), స్పెషాలిటీ అడిటివ్స్ (+17%) విభాగాలు ఈబీఐటీడీఏ ప్రీ ఎక్సెప్షనల్స్ లో ముఖ్యంగా బలమైన వృద్ధిని నమోదు చేశాయి. 2024 పూర్తి సంవత్సరానికి, మునుపటి సంవత్సరం యూరో 512 మిలియన్లతో పోలిస్తే ఈబీఐ టీడీఏ ప్రీ ఎక్సప్షనల్స్ లో 10 – 20 శాతం పెరుగుదలను గ్రూప్ అంచనా వేస్తోంది. 2024 రెండవ మరియు మూడవ త్రైమాసికానికి ఈబీఐటీడీఏ ప్రీ ఎక్సప్షనల్స్ లో వరుస పెరుగుదలను, సాధారణ కాలానుగుణ నమూనా కారణంగా నాల్గవ త్రైమాసికంలో మరింత తగ్గిన అభివృద్ధిని లానెక్సెస్ అంచనా వేస్తోంది.

## ఇష్టంలేకున్నా హార్ధిక్ పాండ్యాను టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక చేశారా?

ముంబై: అమెరికాలో జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌కు .. హార్దిక్ పాండ్యా(ఊజీతీటతిని ఖజీనిటఎజీ)ను వైస్ కెప్టెన్ పాత్రలో ఎంపిక చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా ఆడుతున్న హార్దిక్ విషయంలో.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ విముఖతతో ఉన్నట్లు తెలిసింది. ఓ మీడియాలో వచ్చిన కథనం ప్రకారం.. బీసీసీఐకి కానీ, రోహిత్‌కు కానీ.. హార్దిక్‌ను టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక చేయాలన్న ఉద్దేశం లేదని తెలిసింది. ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్న హార్దిక్ ఈ సీజన్‌లో పెద్దగా పర్ఫార్మ్ చేయలేకపోయాడు. 13 మ్యాచుల్లో అతను 144 స్ట్రయిక్ రేటుతో 200 రన్స్ చేశాడు. 11 వికెట్లు కూడా తీసుకున్నాడు. అయితే వత్తిడిలోనే హార్దిక్ పాండ్యాను టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక చేసినట్లు మీడియా రిపోర్టు పేర్కొన్నది. ఇక టీ20 వరల్డ్‌కప్ తర్వాత రోహిత్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పే అవకాశాలు ఉన్నట్లు కూడా వెల్లడించింది.ఇస్తూ.. హార్దిక్ లాంటి ట్యాలెంట్ ఆటగాడి స్థానంలో మరో ప్లేయర్‌ను తీసుకునే ఛాన్స్ సెలక్షన్ కమిటీకి దక్కలేదని

# కేసీఆర్ బస్సు యాత్రతో గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం : కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, 14:(నేటినిజం ప్రతినిధి): ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకొని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు.

### కేసీఆర్ పోరు బాటతో కార్యకర్తల్లో ఉత్సాహం, జోష్..

కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.